నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

# వైఎస్ఆర్ కడప

మంగళవారం 25 మార్చి 2025 : పేజీలు 8

కడప మేయర్ సురేష్‌కు..

# షోకాజ్ నోటీసులు

**విజిలెన్స్ నివేదిక ఆధారంగా ప్రభుత్వ నోటీసులు**
**15 రోజుల్లో సంజాయిషి ఇవ్వాలని సూచన**



కడప బ్యూరో – మేజర్ న్యూస్

కడప నగర మేయర్ సురేష్ బాబుకు కూటమి ప్రభుత్వం జలక్ ఇచ్చింది. విజిలెన్స్ విచారణ నివేదిక ఆధారంగా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అక్రమాలకు పాల్పడినందుకు మిమ్మల్ని ఎందుకు పదవి నుంచి తొలగించకూడదో వివరణ ఇవ్వాలని కోరింది. అందుకు సంబంధించి 15 రోజులు గడువు ఇచ్చింది. దీనిపై టీడీపీ నేతలు స్పందించారు. ఆపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి (వాసు), కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డిలు మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వ నోటీసులకు సురేష్ బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, కడప నగర మేయర్ సురేష్ బాబు కుటుంబ సభ్యుల పేరుతో ఇష్టానుసారంగా కాంట్రాక్టు పనులు చేశారనే మిగతా 2పేజీలో

## నష్టపోయిన రైతులను..

# ఆదుకోవాలి

## వైయస్ జగన్ డిమాండ్



- వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలి
- వారికి ఇన్సూరెన్స్ సొమ్ము కూడా వచ్చేలా చూడాలి
- రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ
- వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది
- కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు
- రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు

> మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం.

**ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడుగారు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే. చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం. అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని వైయస్ జగన్ స్పష్టం చేశారు.**

కడప బ్యూరో/ లింగాల – మేజర్ న్యూస్

వైయస్సార్ కడప జిల్లా లింగాల మండలంలో భారీ ఈదురుగాలులు, అకాల వర్షాలతో నష్టపోయన పంటలను మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం ఆయన తాతిరెడ్డిపల్లె, కోమన్నూతలలో పర్యటించిన కూలిన అరటితోటలు పరిశీలించారు.

## రైతులకు నష్టపరిహారం అందించేలా చూస్తాం

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి, తాతిరెడ్డి పల్లె గ్రామాల్లో లో శనివారం రాత్రి కురిసిన భారీ ఈదురుగాలులకు వడగండ్ల వర్షానికి నష్టపోయిన అరటి పంట తమల పాకుల పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లక్షల మిగతా 2పేజీలో

కడప కలెక్టరేట్‌లో

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం..



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

తన భూమిని పాస్‌బుక్‌లో ఎక్కుంచలేదని కడప కలెక్టరేట్లో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకుని కడప కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బి.మఠం మండలం ముడమాల గ్రామానికి చెందిన మిగతా 2పేజీలో

మేయర్ అవినీతిపై

## మొదటి నుంచి చెబుతున్నాం



**ఇప్పుడు నిరూపితం అయింది.. అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి పట్టించుకోని జగన్**
**టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**

కడప సిటీ – మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ పాలనలో అవినీతికి పాల్పడిన వారు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని, కడప నగర మేయర్ సురేష్ బాబు అవినీతికి పాల్పడ్డారని, ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇచ్చిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి(వాసు) తెలిపారు. ఈ నోటీసులకు 15 రోజుల్లో మిగతా 2పేజీలో

# కడప మేయర్ సురేష్‌కు..షోకాజ్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. కడప నగరంలో అభివృద్ధి పనులను తన కుటుంబానికి చెందిన కాంట్రాక్ట్ సంస్థ ఎంఎస్ వర్ధిని కన్స్ట్రక్షన్స్ ద్వారా చేయించినట్లు విజిలెన్స్ ఆధారాలు సేకరించింది. మేయర్ పదవిని అనుభవిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన, కుటుంబసభ్యులు కాంట్రాక్టు పనులు చేయవచ్చా?.. చేయరాదనే విషయం మేయర్ దృష్టికి తీసుకెళ్లారా?.. మొత్తంగా వర్ధిని కంపెనీ ఎన్ని పనులు చేపట్టింది.. ఎంత మేరకు బిల్లులు చెల్లించారు వంటి విషయాలను విజిలెన్స్ అధికారులు ఆరా తీశారు. కాంట్రాక్ట్ కంపెనీ డైరెక్టర్లుగా మేయర్ కుమారుడు అమరేశ్, భార్య జయశ్రీ ఉన్నట్లు తెలుస్తోంది. పురపాలక చట్టం నిబంధనలు అతిక్రమించినందున పదవులకు అనర్హులవుతారనే సమాచారాన్ని కమిషనర్ మనోజ్ రెడ్డి నుంచి విజిలెన్స్ అధికారులు రాతమూలకంగా తీసుకున్నారు. ఇదే విషయాన్ని సురేష్ బాబుకు సైతం తెలియజేస్తూ కమిషనర్ లేఖ రాశారు. దీనిపై మేయర్ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని తెలుస్తోంది. దీంతో కమిషనర్ ఇచ్చిన సమాచారంతో విజిలెన్స్ ప్రభుత్వానికి విచారణ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం మేయర్‌కు సోమవారం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు 15 రోజులలోపు సంజాయిషీ ఇవ్వాలని కోరింది. మేయర్ ఇచ్చే సమాధానాన్ని బట్టి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# కడప కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

(మొదటి పేజీ తరువాయి)

గడిమె సుధాకర్ మండల రెవెన్యూ అధికారులు తన భూమికి సంబంధించిన రికార్డ్స్ పాస్‌బుక్‌లో ఎక్కించలేదని ఆవేదన. ఈ మేరకు కలెక్టరేట్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కిరోసిన్ పోసుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వచ్చి అడ్డుకుని స్టేషన్‌కు తీసుకెళ్లారు. భూమిని పాస్ బుక్ లో ఎక్కుంచలేదని కడప కలెక్టరేట్లో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం. బి.మఠం మండలం ముడ మాల గ్రామానికి చెందిన గడిమె సుధాకర్ మండల రెవెన్యూ అధికా రులు తన భూమికి సంబంధించిన రికార్డ్స్ పాస్‌బుక్‌లో ఎక్కించలేదని ఆవేదన. ఈ మేరకు కలెక్టరేట్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో కిరోసిన్ పోసుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వచ్చి అడ్డుకుని స్టేషన్‌కు తీసుకెళ్లారు.

# అరటి రైతులకు నష్టపరిహారం అందించేలా చూస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు రెండు మూడు రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల కు అరటి పంట నేల కూలడం తో రైతుల కు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని అన్నారు. రైతుల నష్టం పూడ్చలేనిదని ఇన్పుట్స్ సబ్సిడీ ఎక్కువ వచ్చేలా చేస్తామని ఆయన అన్నారు. రైతులందరూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలని అన్నారు. ప్రతి రైతు కు ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల తాసిల్దార్ ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి,పులివెందుల ఆర్డీవో లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఆర్టికల్చర్ ఆఫీసర్స్ అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి రమణారెడ్డి మహేశ్వర్ రెడ్డి గంగిరెడ్డి జ్ఞానేశ్వర్ నాయుడు, పుల్లానాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షేక్ హస్సన్ అహ్మద్ మృతికి నివాళులు



**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ :** మునిసిపాలిటిలో పని చేస్తున్న బద్వేల్ మార్కెట్ స్ట్రీట్ చెందిన షేక్ హస్సన్ అహ్మద్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజ గోపాల్ రెడ్డి, 5వార్డ్ ఇన్‌చార్జ్ సింగసాని శివయ్యలు షేక్ హస్సన్ అహ్మద్‌కు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కెజిబివి పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 6 వ తరగతి ప్రవేశానికి మరియు 7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అనూష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22 నుండి ఏప్రిల్ 11 తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులు అని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కు పరిగణించబడతాయని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు.

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి : వైయస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

బాధిత రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు తమకు పంటల భీమా అందడం లేదని తమ అవేదనను వ్యక్తం చేశారు. లింగాల మండలంలో ఈదురు గాలులు, అకాల వర్షాలతో దాదాపు 4 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. అనంతరం వైయస్ జగన్ రైతులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఆయన ఏమన్నారంటే.. చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023-24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు. ఆ తర్వాత 2024-25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు. దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం. అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు. ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది. వరసరగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ-క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ-క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరి గితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలే దన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదన్నారు.

**రైతులకు పెట్టుబడి సాయం లేదు..**

అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

**పులివెందులలో నిరుపయోగంగా కోల్డ్ స్టోరేజీ..**

పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం. కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు. దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేదని వైయస్ జగన్ తెలిపారు.

**దారుణంగా పతనమైన పంటల ధర..**

రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది. ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు. మిర్చిది అదే పరిస్థితి. ధాన్యం కొనుగోలుదీ అదే పరిస్థితి. టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. గతంలో చీనీ పంటకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టన్నుకు లక్ష వరకు వచ్చింది. స్యూట్ (కమిషన్) లేకుండా రైతులకు మేలు చేయగా, ఈరోజు అదే ధర కేవలం రూ.23 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు మాత్రమే పలుకుతోందన్నారు.

**ప్రతి రైతుకు ఇదే నా భరోసా:**

4 వేల ఎకరాల రైతులకు ఒకటే భరోసా ఇస్తున్నాను. ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే. చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం. అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని వైయస్ జగన్ స్పష్టం చేశారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు



**కడప, మేజర్‌న్యూస్ :** ముందస్తు చర్యలు చేపట్టి అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వచ్చే వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వంటి సమస్యలను అధిగమించాలని.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో "తాగునీటి కొరత, వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యలు" పై.. జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా అదనపు వైద్యాధికారి ఉమామహేశ్వర కుమార్ లతో కలిసి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రెండు నెలలు ఇదే పరిస్థితి వుండే అవకాశాలు ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వేసవిలో అనవసరంగా బయ టకు రాకూడదని అత్యవసర పనులు ఉంటే ఉదయం పూటనే పూర్తి చేసుకోవాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తగా గొడుగు వాడటం, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాలను ధరిం చడం, తలకు టోపీ లేదా రుమాలు వాడటం, వేడిగాలులు తగల కుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. అన్ని మండలాల్లో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏ.ఎన్.ఎం.లతో సమన్వయం చేసు కుని వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా, అలాగే తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని.డ్వామా అధికారులను ఆదేశిం చారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో.. చిన్నపిల్లలు, గర్భిణీల సౌలభ్యం కోసం ముందస్తుగా.. ఓఆర్ఎస్ సంబందిత ద్రావకాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఎలాంటి కొరత లేకుండా.. మంచి నీటి వసతి పూర్తిస్థాయిలో కల్పించడంతో పాటు విద్యార్థులకు వడగాల్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులు, పశు పక్షాదులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పటు చేసి.. నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆటవీశాఖాధికారులను ఆదేశిం చారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవి వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి.. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు మొదలైన జీవాలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలతో పాటు అన్ని పశు ఆరోగ్య కేం ద్రాల వద్ద పశువులకు నీటి తొట్ల ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో త్రాగు నీటి వసతితో పాటు.. ప్రథమ చికి త్సకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టా లని. రైల్వే, ఆర్టీసీ శాఖల స్టేషన్, జోనల్ మేనేజర్లను డిఆర్వో ఆదే శించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని.. పబ్లిక్ గ్యాద రింగ్ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా.. మున్సిపల్ కమీషనర్లు బాధ్యత తీసుకోవాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 104, 108 మొబైల్ మెడికల్ వాహనాల సేవలను.. వేసవిలో విస్తృతం చేయాలన్నారు. వడదెబ్బ, అతిసారం.. లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు.. వెంటనే స్పందిస్తూ.. తక్షణ సేవాలందించాలన్నారు. వడదెబ్బ కేసుల రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఆ వివరాలను.. డిఆర్వోకు నివేదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జనసమూహాలు ఉన్నచోట విరివిగా.. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాల సౌజన్యంతో, ఎన్.జి.ఓ.ల భాగస్వామ్యంతో విరివిగా చాలివేంద్రాలు ఏర్పాటు చేయించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉండే ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర గ్రీన్ తెరలను ఏర్పాటు చేయించాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల ద్వారా అవసరం ఉన్న చోట మంచినీటి చలివేంద్రాల నిర్వహణ బాధ్యతను అప్పగించాలన్నారు. ఎండ సమయంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పని చేసే వారు.వేసవి సీజన్లో పాటించాల్సిన జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు అత్యంత జాగ్రత్తలు వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డ్వా మా పీడి అదిశేషారెడ్డి, అను బంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడి వోలు, మున్సిపల్ కమి షనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సమిష్టిగా క్షయను అంతం చేయాలి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : గత 10 సంవత్సరముల కాలంతో పోల్చుకుంటే క్షయ వ్యాధి దాదాపుగా 18 శాతం అదుపులో ఉందని ఇంకా దీని ప్రభావంతో ఇప్పటికీ ఏడాదికి లక్షల్లో మరణాలు సంభవిస్తున్నాయి అని ఈ వ్యాధి పై అందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ కరీముల్ళ అన్నారు. మార్చి 24 ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా మైదుకూరు క్షయ విభాగపు సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సురేష్ బాబు ఏర్పాటు చేసిన ర్యాలీ నందు డాక్టర్ కరీముల్ల మాట్లాడుతూ క్షయ అనే వ్యాధి మైకోబాక్టీరియమ్ ట్యూబర్కులోసిస్ అనే బ్యాక్టీరియా వలన గాలి ద్వారా సంభవిస్తుందని శరీరంలోని వెంట్రుకలకు, గోర్లకు తప్ప ఏ భాగంకు అయినను సోకవచ్చునని, ముఖ్యంగా ఊపిరితిత్తులు ఎక్కువగా ఈ వ్యాధికి గురి అవుతుంటాయని సరైన చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా అంతం చేయవచ్చునని, ఎవరికైనా దీర్ఘకాలిక దగ్గు (కొన్నిసార్లు రక్తంతో), ఛాతీ నొప్పి, బలహీనత, అలసట బరువు తగ్గడం, అదుపులోకి రాని జ్వరం, రాత్రి చెమటలు రావటం సాధారణంగా కనిపించే లక్షణాలని, కేవలం 6 నెలల కాలం లోనే దీనిని పూర్తిగా అంతం చేయవచ్చునని, ఏ మాత్రం అశ్రద్ధ చేసినా ప్రాణహాని సంభవిస్తుందని డాక్టర్ సయ్యద్ కరీముల్ల తెలియ జేశారు. అందరూ కూడా అప్రమత్తమై పై లక్షణాలు కనపడిన వెంటనే పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స చేయించు కోవటం వలన ప్రాణహాని లేకుండా కాపాడుకోవచ్చునని, లక్షణాలు ఉన్న వారు తప్పనిసరిగా మాస్కులను ధరించటం వలన దీని వ్యాప్తిని అరికట్టవచ్చు నని, అలాగే పుట్టిన పిల్లలకు బీసిజి టీకాను పెద్దలకు అనగా 18 సంవత్సరములు దాటిన వారుకూడా ఈ బీసిజి టీకా లను ప్రణాళిక ప్రకారం వేయించుకోవటం ఎంతైనా అవసరమని డాక్టర్ సయ్యద్ కరీముల్లా విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో వైద్యులు శ్రీలలిత, మన్సూర్ అహ్మద్, ఐసీటీసీ కౌన్సిలర్ ప్రసాద్, కౌమార ఆరోగ్య కౌన్సిలర్ సుబ్రమణ్యం, రక్తనిల్వ కేంద్రం సిబ్బంది ఆనంద్, ఖలీల్ తో పాటు ఇతర సిబ్బంది, ఆయుర్వేద విభాగపు సిబ్బంది, మైదుకూరు సెర్ప్ ఎన్జిఓ లింక్ వర్కర్స్, ఔట్ రీచ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# కేజీబీవీ లలో ప్రవేశాల కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

### ఎంఈఓ నిర్మల

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పథక సంచాలకుల వారి ప్రకటన మేరకు 6, 11 తరగతులలో ప్రవేశం కొరకు, 7, 8,9 ,10, 12 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం కస్తూర్బా పాఠశాలలో ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్11 వ తేదీ వరకు పేద విద్యార్థులకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని, ఆయా తరగతుల ప్రవేశం కొరకు స్థానిక కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ ను సంప్రదించి బాలికల ప్రవేశం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెనని కాశినాయన మండల విద్యాశాఖ అధికారి నిర్మల తెలిపారు. బాలరాజు పల్లి గ్రామం లో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కేజీబీవీ వరికుంట్లలో జరిగే వివిధ రకాలైన కార్యక్రమాలు, స్టడీస్, హాస్టల్ వసతి మొదలైన సదుపాయాల గురించి వారికి వివరించడం జరిగింది. అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల వారు, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వారు మాత్రమే అడ్మిషన్ కొరకు నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొనవలెననే ఆమె తెలిపారు.. 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి కె.జి.బి.వి స్కూల్ లో అడ్మిషన్స్ డ్రైవ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండల విద్యా శాకాధికారి ఓ. నిర్మల, సి.ఆర్. పి లు రాజు,ఖాజా,ఎం. ఐ.ఎస్ కో ఆర్డినేటర్ దస్తగిరి, కె.జి.బి.వి. ప్రిన్సిపాల్ మెర్సీరాణి, సోషియల్ స్వాతి పాల్గొనడం జరిగింది.

# సకాలంలో పనులు పూర్తి చేయాలి

### పిఆర్ ఈఈ శ్యాంసుందర్ రాజు




**రాజుపాళెం, మేజర్ న్యూస్:** నిర్దేశించిన సమయానికి అభివృద్ధి పనులు గుత్తేదారులు పూర్తిచేయాలని జమ్మలమడుగు పంచాయతిరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఎం. శ్యాంసుందర్ రాజు అన్నారు సోమవారం పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని బైపాస్ రోడ్డు నుండి జిల్లా సరిహద్దులోని రాజోలి గ్రామం వరకు నిర్వహిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం పేస్-2 క్రింద 1.58 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అక్కడ రోడ్డు పనికి సంబంధించి జిఎస్ బిపనులను ఈఈపరిశీలించారు. సోమాపురం సమీపంలోని మడ వంక పై లో లెవెల్ కాజు వే నిర్మాణానికి డిఎంఎఫ్ నిధుల కింద రూ60 లక్షలు నిధులు మంజూరు చేశారు.ఈ పనికి గాను టెండర్ ప్రక్రియ పూర్తయింది మడువంక వద్ద లో లెవెల్ కాజు వే స్థలాన్ని ఈ ఈ పరిశీలించారు వీలైనంత తొందరగా పనులు మొదలు పెట్టాలని గుత్తేదారునికి సూచించారు ఈకార్యక్రమంలో పి ఆర్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి ఏఈ సాయి నరేష్ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెంకట్, నవీన్ పాల్గొన్నారు.

# వైవీయూలో క్యాంపస్ డ్రైవ్




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయంలోని గురుకులం భవనాల్లో భాష్యం విద్యా సంస్థలలో ఉద్యోగాల కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. వైవియు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయభారతి పర్యవేక్షణలో సాగిన ఈ క్యాంపస్ డ్రైవ్ లో వివిధ విభాగాలకు చెందిన 84 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 19 మంది టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. వీరిని వైవియు అధికారుల అభినందించారు. ఈ కార్యక్రమంలో వై వి యు ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ గణేష్ నాయక్, భాష్యం విద్యాసంస్థల రాయలసీమ కోఆర్డినేటర్ రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంటు వ్యాధి : మందులతోనే నివారణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, తప్పనిసరిగా మందులు వీడితేనే నివారణ సాధ్యమని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రి నందు సోమవారం నిర్వహించిన అవగాహనా ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 24 వ తేది ఈ క్షయ వ్యాధి దినోత్సవం చేస్తారని, క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అని, క్షయ వ్యాధి అంటువ్యాధి అని, క్షయ రోగి దగ్గినపుడు, తుమ్మినపుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని, రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి తగ్గడం మొదలగు లక్షణాలు వున్నవారు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గళ్ళ పరీక్ష, ఎక్స్ రే, ఆధునికమైన సి బి నాట్ చేయించుకోవాలని, క్షయ వ్యాధి వుంది అని తెలితే వారు 6నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని, వాడక పోతే ప్రమాదం వుంటుందని వివరించారు. ఈ మందులు ఆశ వర్కర్ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇస్తారని, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్స ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదించవలసిన అవసరం లేదని ఈ వ్యాధి వచ్చిన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని, క్షయ వ్యాధి గ్రస్తునికి చికిత్స సమయంలో




నెలకు 1000/-పోషకాహారం కొరకు డైరెక్ట్ బ్యాంకు అకౌంట్ నందు వేస్తారని, ముందు జాగ్రత్త లో భాగంగా క్షయ వ్యాధి గ్రస్తుని కాంటాక్ట్స్ కు సివై టి బి చర్మ పరీక్షలు చేసి వారికి టి బి వుందా లేదా చేస్తారని తెలిపారు. టి.బి రహిత భారత్ కోసం నన్ను నేను అంకితం చేస్తున్నాని ప్రతిజ్ఞ చేశారని, అలాగే ప్రజలందరూ క్షయ వ్యాధి రహిత దేశంగా చేసేలా ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి డాక్టర్స్ ఆసిఫ్, సూర్య నాగలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణెమ్మ, డి పి యం ఓ శివశంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, రేడియోగ్రాఫర్ రామచంద్ర, టి బి సూపర్ వైజర్స్ రాజారత్నం, హుస్సేన్, గంగ, శ్రీదేవి, స్టాఫ్ నర్సెస్, టి బి మరియు ఏ ఆర్ టి సిబ్బంది, ఆశ మరియు ట్రైనింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.


# మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు

### బద్వేల్ అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ యం.రాజగోపాల్, ఎస్.ఐలు యం. సత్యనారాయణ, జె.రవికుమార్, సిబ్బంది కడప జిల్లా పోలీస్ కళాజాగృతి బృందం చే బద్వేల్ టౌన్‌లోని బిజీ వేముల వీరారెడ్డి విద్యా సంస్థల సోమవారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో,మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులు స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హెూమ్ మినిస్టర్ వంగళపూడి అనిత జన్మదిన వేడుకలు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** మాదిగ జాతి ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణం యస్సి కాలనిలో యస్సి,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ హెూంమంత్రిగా మహిళల రక్షణ బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి, యంఆర్‌పియస్ నాయకులు కారపాకుల రాజ శేఖర్,మేకల ఓబన్న,భాస్కర్ సుధాకర్, మేకల లింగమయ్య, బిజెపి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి


### డాక్టర్ చెన్నారెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.చెన్నారెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యుల ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ లేని సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ అంకితం అవుదామన్నారు.టీబీ నివారణ మనందరి బాధ్యతని టీబీ అంతం మనందరి పంతం అనే నినాదాలు పలికి వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ చందన, పిహెచ్‌సి, అర్‌హెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వల్లూరు క్వ్యాస్షన్ పేపర్ లీకేజీ పై తక్షణమే విచారణ చేపట్టాలి

**ఏడికి ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ వినతిపత్రం**




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వల్లూరు క్వ్యాస్షన్ పేపర్ లీకేజీపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ కడప జిల్లాలోని వల్లూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో క్వ్యాస్షన్ పేపర్ లీకేజ్ కావడం అక్కడ కాపీ రాపియడమే కాకుండా వేంపల్లి కూడ పంపించడం జరిగిందని తెలిపారు. కడప గురుకుల పాఠశాలలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఇన్విజిలేటర్స్ కు ప్రతి రోజు పార్టీ ఇస్తూ మా పిల్లలకు వంద మార్కులు రావాలని చీఫ్‌ను మ్యానేజ్ చేస్తూ ఇష్టారాజంగా కాపీలు జరిపిస్తున్నారని తెలిపారు. ఇవి కాకుండా కమలాపురం, పెండ్లిమర్రి, వెల్లటూరు, మైదుకూరు జమ్మలమడుగు ప్రాంతాల్లో కూడా ఇష్టారాజంగా కాపీలు జరిపించడం జరుగుతుంది ఇక్కడే స్టేట్ అబ్జర్వర్ ఉన్న లెక్కలేనితనంతో కాఫీలు జరుపుతున్నారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తమ స్కూలు మార్కుల ఇమేజ్ కోసం ప్రతిభ కలిగిన విద్యార్థులను జీవితాలతో చెలగాటపడడం సరి కాదన్నారు. తక్షణమే వీటి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బస్టాండు, జంతువధశాలలకు వేలంపాటలు

**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్, జంతువాదశాల లకు ఈనెల 28న బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన ఈ వేలం పాటలలో పాల్గొనదలచేవారు వివరాలకు తమను సంప్రదించాలని తెలిపారు.

## అరటి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి వినతి పత్రం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని తాసిల్దార్ ఈశ్వరయ్యను కలిసిన పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ధ్రవకుమార్ రెడ్డి, మరియు లింగాల మండల అధ్యక్షుడు, మొయిళ్లశంకర్రెడ్డి, కలసి, రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ఈశ్వరయ్యకు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ఇంచార్జి ధ్రవకుమార్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలో అకాల వర్షానికి వంటలు నష్టపోయిన అరటి రైతులను వెంటనే ఆదుకోవాలని వారు అన్నారు. లింగాల మండల అధ్యక్షులు శంకర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి ఈశ్వరయ్యను కోరారు .ఈ సందర్భంగా వారు తమ దృష్టికి వచ్చిన రైతుల పంట నష్టాల గురించి ఎమ్మార్వోకు వివరించారు.లింగాల మండలం చాలామంది రైతులు అరటి తోటలను చేతికి వచ్చాక నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారాన్ని వెంటనే వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రెవిన్యూ అధికారిని కోరారు. రెవిన్యూ అధికారులతో ఖచ్చితమైన లెక్కలను వేసి నష్టపోయిన రైతులను మాత్రమే ఆదుకోవాలని వారు కోరారు. అలాగే లింగాల మండలంలో ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన భూములలో చాలామంది ఆక్రమించుకొని గ్రావెల్ను ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని దీనిని కూడా అరికట్టాలని వారు కోరారు. అలాగే అక్రమ మైనింగ్ లు కూడా లింగాల మండలంలో ఎక్కువగా ఉన్నాయని ఈ మైనింగ్లను కూడా వెంటనే మూసివేయాలని తాసిల్దార్ ఈశ్వరయ్య తో వారు కోరారు.

## గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శక్తి యాప్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :**శక్తి యాప్ ఇన్స్టాలేషన్ ప్రోగ్రాంను జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ టి. వెంకట నరసింహులు టీమ్ సభ్యులు,ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో చదివే విద్యార్థినులు ను సమావేశపరచి వారి చరవాణి లో "శక్తి" యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి దాని ప్రయోజనాలను వివరించారు. దానిని ఎలా ఉపయోగించాలి అనే డెమో ను మహిళా పోలీస్ వారు చేసి చూపించారు. ఈ ప్రోగ్రామ్ వలన రాష్ట్రంలోని మహిళలు అందరికి ఎంతో ఉపయోగం అని కళాశాల విద్యార్థినులు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి,హోమ్ మినిస్టర్‌కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ సంజీవ రెడ్డి, పిడి షఫీ, హాజీవలి, సుబ్బిరామిరెడ్డి,సుధీర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ-పఢాయి భీ కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వి .కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ-పఢాయి భీ గురించి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ను అంగన్వాడి సూపర్వైజర్ హసీనా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి రోజున నవచేతన 0-3 సంవత్సరాల అభివృద్ధి దశలు, పిల్లల సమగ్ర అభివృద్ధి గురించి,ఆదర్శ శీల 3-6 సంవత్సరాల పిల్లలలో శారీరక ,మానసిక భాష, సామాజిక, నైతిక విలువల గురించి, సృజనాత్మక అభి వృద్ధులద్వారా ఆటపాటల విద్య, పోషణ గురించి తెలపడం జరిగినది. రెండో రోజున పెరుగుదల పర్యవేక్షణ గురించి, మూడవ రోజున దివ్యాంగుల ప్రత్యేక అవసరాల పిల్లలగురించి శారీరక ,మానసిక లోపాలు మొదటి దశలోని గుర్తించే విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు, ప్రతిరోజు తీసుకునే పోషకాహారం గురించి రక్తహీనత రాకుండా చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, అయోడిన్ ఉప్పు తదితర విషయాలు ను వివరించడం జరిగినది.



హెడ్ మాస్టర్ నరసింహ రావు ముఖ్య అతిథిగా హాజరు అయ్యి ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి బాగా శిక్షణ పొంది గ్రామాలలో తల్లుల ,పిల్లల యొక్క అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## టైక్వాండో శిక్షణతో విద్యార్థినిల్లో ఆత్మవిశ్వాసం

**వైవియు. ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి**

**వైవీయూ, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసానికి ధైర్యానికి టైక్వాండో శిక్షణ సహాయకారిగా నిలుస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి అన్నారు. సోమవారం యోగివేమన విశ్వవిద్యాలయ వసతి గృహాల విద్యార్థినిలకు క్యాంపస్ లో తైక్వాండో రెండో విడత శిక్షణ తరగతులను కళాశాల ప్రధానాచార్యులు, హాస్టళ్ల చీఫ్ వార్డన్ ప్రొ.ఎస్.రఘునాథ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత శిక్షణలో విద్యార్థినిల ఆకాంక్షల మేరకు రెండో విడత శిక్షణ అమలు చేస్తున్నామన్నారు. భయం మనిషిని అచేతనంగా చేస్తుందని, ధైర్యం అనంత శక్తిని ఇస్తుందని ఉద్బోధించారు.టైక్వాండో మానసిక క్రమశిక్షణను పెంపొందిస్తుందన్నారు. ప్రతిరోజూ సాయంత్రం గంటన్నర పాటూ నిపుణులు శిక్షణ ఇస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థినిలకు వారం రోజులపాటు ఆదనంగా పౌష్టికాహారం అందజేస్తామన్నారు. టైక్వాండో శిక్షణ నిపుణులు నాగూర్ బాబు మాట్లాడుతూ ఆత్మ



రక్షణ టైక్వాండో అనేది ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్పే ఒక యుద్ధ కళ అని వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వల్లూరు సెంటర్‌లో పరీక్షా పత్రం లీక్

**చర్యలు చేపట్టిన డీఈవో షంషుద్దీన్**



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కడప జిల్లాలో గత 24 తేదీన సోమవారం జరిగిన గణితం పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు వాట్సాప్ గ్రూప్ లో వచ్చినట్లు పిర్యాదు అందడంతో చర్యలు తీసుకున్నట్లు డిఇఓ షేక్ ఇంషద్దీన్ తెలిపారు.తమ సిబ్బంది ఆధ్వర్యంలో సదర అంశంపై విదారించగా సదరు ప్రశ్నాపత్రం జిల్లా పరిషత్ పాఠశాల వల్లూరు సెంటర్ నెంబర్(64044) నుండి బయటకు వచ్చిందని నిర్ధారించడమైందని డీఈవో షంషుద్దీన్ తెలిపారు. వెంటనే వల్లూరు పోలీసులకు సమాచారం చేరవేగా పోలీసులు జి సాయి మహేష్ వల్లూరు మండలం (వాటర్ మెన్), విఘ్నేశ్వర్ రెడ్డి (బయటి వ్యక్తి), ఎం రామకృష్ణమూర్తి (చీఫ్ సూపరిండెంట్) ఎన్ శ్రీనివాస్ రెడ్డి (డిపార్ట్మెంటల్ ఆఫీసర్) ఎం రమణ ఇన్విజిలేటర్ పై ఎస్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు అలాగే విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఇన్విజిలేటర్ ను ముగ్గు రిని విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు సంబంధిత విద్యార్ధిని పరీక్షల నుంచి డిపార్ చేయడం జరిగిందని చెప్పారు తదుపరి పరీక్షలలో మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి మిగతా సిబ్బందికి సూచించారు. పరీక్షలలో తమ పిల్లలకు మంచి మార్కులు రావాలని తల్లిదండ్రుల నుంచి గాని,బయట వ్యక్తుల నుంచి గాని ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తట్టుకొని మన కర్తవ్యం పట్ల జాగరుకతతో వ్యవహరించాలని వృత్తి ధర్మాన్ని పాటించాలని డీఈవో అన్నారు. పరీక్షలు సజావుగా సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న డీఈవో

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న సమయంలో డీఈవో షంషుద్దీన్ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సోమవారం ఆయన వేంపల్లి జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు మ్యాథమెటిక్స్ పరీక్ష రాస్తుండగా పరీక్ష హాల్లోకి వచ్చి విద్యార్థులను పైకి లేపి పేర్లు అడుగుతూ మాస్ కాపీయింగ్ కొడుతున్నారని బెదిరించారని తెలిపారు. కాపీలు రాస్తున్నారు అని అందరి ముందు లేపి అడగడంతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారు. పరీక్ష రాసే సమయంలో ఒకవైపు సిట్టింగ్ స్క్వాడ్, డీఈవో విద్యార్థులపై ఒత్తిడి తేవడంతో వచ్చిన ప్రశ్నలకు కూడా సమాధానం రాయలేకపోయామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. రేపు జరగబోయే సైన్సు పరీక్షకు వెళ్ళమని పాఠశాల కూడా వెళ్ళమని విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థులు ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో జరిగిన విషయాన్ని చెబుతూ ఏడుస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో డిఇఓ సిట్టింగ్స్ స్క్వాడ్ లపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై డిఇఓ ను వివరణ అడగగా వేంపల్లిలో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో మాస్ కాపింగ్ జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదుల నేపథ్యంలో తనిఖీలు చేయడం




జరిగిందన్నారు. ముఖ్యంగా ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఇన్విజిలేటర్లు మాస్ కాపీయింగ్ జరిపిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. అందుకు సంబంధించి వీడియోలు కూడా పంపిస్తామని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఇన్విజిలేటర్లు ఎవరైనా సరే ఫిర్యాదులు నిజమైనట్లు తేలితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# క్షయ వ్యాధి రహిత మండలంగా చాపాడు




చాపాడు మేజర్ న్యూస్ : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్బంగా సోమవారం ప్రజలకు టీబీ వ్యాధి పట్ల అవాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీవాణి , నక్కలదిన్నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి.కావ్య మాధురి, డాక్టర్ పి.ఓబులేసు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్బంగా డాక్టర్స్ మాట్లాడుతు టీబీ వ్యాధి లక్షణాలు గురించి క్లుప్తంగా వివారించారు. 2 వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మంద గించడం,బరువు తగ్గడం, దగ్గినపుడు కల్లల్లో రక్తం పడడము, లాంటి లక్షణాలు ఉంటే చాపాడు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా గళ్ళ పరీక్షలు నిర్వహిస్తామని గళ్ళ పరీక్షలో పాజిటివ్ వస్తే 6నెలలు ఉచితంగా టీబీ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు, సీబీనాట్, ఆర్ టి పిసి ఆర్,ద్వారా నిర్ధారణ చేయడం జరుగుతుందని, టీబీ వ్యాధి గ్రస్తులకు చికిత్స సమయంలో ప్రభుత్వం నెలకు 1000/ చొప్పున పోషకాహారం కొరకు ఆర్థిక సాయం వ్యాధి గ్రాస్తుల బ్యాంకు అకౌంట్ బదిలీ చేయబడుతుందని డాక్టర్స్ రాజేష్ కుమార్, శ్రీవాణి, కావ్య మాధురి,ఓబులేసు లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ , సూపర్ వైజర్స్ వైద్య సిబ్బంది తో పాటు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య ,ఆశ నోడల్ అధికారి సుకన్య , సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబు రెడ్డీ, టి.ప్రసాద్, టి బి సూపర్ వైజర్ సురేష్,ఫార్మసీ అధికారి జి.సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, స్టాఫ్ నర్స్ శిల్పాయం ఎల్ హెచ్ పి కీర్తి, ఏఎన్‌యంలు స్రవంతి, శాంతకుమారి, సుజాత, ప్రజలు పాల్గొన్నారు,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి జడ్పిటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కుమారుడు ప్రీతం కుమార్ రెడ్డి వివాహం సురభి గ్రామం రెడ్డివారి పల్లెకు చెందిన వైష్ణవితో ఈ నెల 12న శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగింది. 23 వ తేదీన వేంపల్లి లో వివాహ రిసెప్షన్ జరిగింది. రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి వివాహ రీసెప్షన్‌లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం అతి పవిత్రమైనది, శ్రేష్టమైనదనీ అన్నారు. ఈ బంధానికి పెళ్లి చట్ట బద్దత, సామాజిక భద్రత కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, అయిచర్ రమణ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర డిగ్రీ కళాశాలపై అవాకులు, చవాకులు చేస్తున్న వారిపై న్యాయ పరమైన పోరాటం చేస్తాం



ప్రొద్దుటూరు (మేజర్ న్యూస్): శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలపై అవాకులు చవాకులు చేస్తున్న వారిపై న్యాయ పరమైన చట్ట పరమైన పోరాటం చేస్తామని కళాశాల కరస్పాండెంట్ అర్కట వేముల హరినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు విద్యా విధానాలను బట్టి కళాశాలకు పర్మినెంట్ అఫిలియేషన్ రావడం జరిగిందన్నారు. యూజీసీ నుంచి 2(ఎఫ్),12(బి) కూడా రావడం జరిగిందని, విద్యా ప్రమాణాలలో మెరుగైన విధానాలు అవలంబిస్తున్నందుకు న్యాక్ నందు బి ప్లస్ ప్లస్ గుర్తింపు కూడా వచ్చిందన్నారు. ఇవన్నీ సాధించడం వలన కళాశాలకు అటానమస్ గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. అటానమస్ అనునది యూజీసీ నుంచి వచ్చినటువంటి కళాశాలకు ఒక హెూదా ఇలా కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ వెళ్తున్న క్రమంలో కొంతమంది మా కళాశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అడ్మిషన్లు చేసుకునే సమయంలో ఇలా అసత్య ప్రచారము చేస్తూ కళాశాల యొక్క మంచి పేరును చెడగొడుతున్నారన్నారు. ఇదంతా మూడవ వ్యక్తి కి లాభం చేకూరేలా చేస్తున్నారే తప్ప ఈ అసత్య ప్రచారంలో నిజం లేదన్నారు. ఇలా అవాకులు చవాకులు చేస్తున్న వారిపై న్యాయ పరమైన చట్ట పరమైన పోరాటం చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక కళాశాల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అని చెప్పుటకు చాలా సంతోషంగా ఉందని, విద్యార్థిని విద్యార్థుల విధానాల్లో మరింత అభివృద్ధి పరమైనటువంటి టైం టేబుల్ ద్వారా వారికి విద్యతో పాటు ప్లేస్మెంట్స్ కూడా వచ్చేలా కంపెనీలను కళాశాలకే పిలిపించి రిక్రూట్మెంట్ చేస్తూ డిగ్రీ విద్యతోనే ఉద్యోగాలు కూడా సాధించగలమని నిరూపిస్తున్న క్రమంలో ఇటువంటి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని అందరికీ తెలియజేస్తున్నామన్నారు.

# ముద్దనూరులో టీబి నివారణపై ర్యాలీ




ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ వైద్యుడు నాగార్జున ఆధ్వర్యంలో ప్రపంచ టీబి నివారణ దినోత్సవ కార్యక్రమం పై ర్యాలీని నిర్వహించడం జరిగిందని, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం టీ బి వ్యాధిని, ప్రపంచం నుండి పూర్తి గా నియంత్రణ చేసేందుకు ప్రతి ఒక్క వైద్య ఉద్యోగి సిద్ధం కావాలని డాక్టర్ నాగార్జున తెలపడం జరిగిందన్నారు. ప్రజలకు ఈ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొనే విధంగా ఆరోగ్య విద్య ద్వారా చై తన్య పరచాలని డాక్టర్ నాగార్జున కోరారని, వ్యాధి లక్ష ణాలను ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శోభకుమారి, రామారావు, స్టాఫ్‌నర్స్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఫార్మసిస్ట్ జగదీశ్, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్, వైద్యసిబ్బంది ఇందిరమ్మ, లక్ష్మీదేవి,రమాదేవి, సి హెచ్ ఓ లు వాణి, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కొనసాగుతున్న అన్నప్రసాద పంపిణీ



ప్రొద్దుటూరు (మేజర్ న్యూస్): శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం పట్టణానికి చెందిన వెన్నపూస విజయకుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన, ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యపై దృష్టి పెట్టండి సారూ..

## రోగాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు - రంగసముద్రం పంచాయతీలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర


**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలము పరిధిలోని రంగసముద్రం పంచాయతీ పరిధి మహబూబ్నగర్ మొదటి, రెండవ, మూడవ వీధిలో సిపిఎం పార్టీ తలపెట్టిన స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య పాదయాత్ర రెండవ రోజు మండల కమిటీ ఆధ్వర్యంలో తల పెట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ మహబూబ్ నగర్లోని మూడు వీధులలో ప్రభుత్వ పథకాలు అందలేదని, కరెంటు చార్జీలు విపరీతంగా పెంచడం జరిగిందని, రేకుల రూములకు పన్నులు మరింత ఎక్కువ వేస్తున్నారని, 1000 నుంచి 1500 రూపాయలు ఇంటి పన్ను వేయడం జరుగుతుందని అక్కడి ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఆ వీధులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, కాలువలు లేక మురికి నీరంతా రోడ్డుపై ప్రవహించడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పై పంచాయతీ, మండల అధికారుల దృష్టికి ఫలితం శూన్యమన్నారు. ఇక్కడ నివసించే ప్రజలు ఇంటి పన్ను, కొళాయి పన్ను ఇతరత్రా పన్నులు కడుతున్నప్పటికీ అధికారులు మాత్రం డ్రైనేజీ సమస్యపై శ్రద్ధ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని



మహబూబ్నగర్ మూడో వీధిలోని డ్రైనేజీని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తానని భైరవ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బీబీ ,మేరీ ,ఓబులమ్మ, రవి ,సాయి, నారాయణ వెంకటలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్స్ కొరకు ప్రచారం చేస్తున్న సెలబ్రిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి



తెలుగు రాష్ట్రాలలో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ ఎక్కువ అయ్యాయని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన పోరుమామిళ్ల లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఈనాడు తెలుగు రాష్ట్రాలలో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ అధికం కావడం యూనివర్సిటీల్లో, ఇంజనీరింగ్ కాలేజీల్లో, మెడికల్ కాలేజ్‌లో చదువు కుంటున్న యువత ఆన్లైన్ గేమ్స్‌కు అలవాటు పడి అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం అన్నారు. యువతను తప్పుదోవ పట్టించే విధంగా టీవీలలో, పేపర్లలో యాడ్స్ ద్వారా కోటీశ్వరులు కావచ్చని సినీయాక్టర్స్ సెలబ్రిటీలు తెలుగు రాష్ట్రాలలో ప్రచారం ఎక్కువ స్థాయిలో చేయడం జరుగుతుందన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని ఆయన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ ఆన్లైన్ గేమ్స్ ప్రచారం చేస్తున్న సెలబ్రిటీలపై కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రభుత్వం,పోలీస్ అధికారులు ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అమాయక యువత చనిపోకుండా కాపాడాలన్నారు. మాదకద్రవ్యాలు, మట్కా కన్నా ప్రమాదకరమని ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో మా గ్రామానికి చెందిన ఒక ఇంజనీరింగ్ స్టూడెంట్ తిరుపతి ఇంజనీరింగ్ కాలేజీలో ఆన్లైన్ గేమ్స్ అలవాటు పడి పది లక్షల రూపాయలు అప్పులు చేయడం జరిగిందని, అతను ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్‌లో పరీక్షలు కూడా రాయలేక పోవడం వారి తల్లిదండ్రులకు తెలిసి తన కుమారుని భవిష్యత్తు కోసం ఇంజనీరింగ్ పూర్తి చేయాలనే తపనతో పేద కుటుంబం అయిన సరే అయినా అప్పు కట్టడం జరిగిందని నాగార్జున రెడ్డి తెలిపారు.

# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## డిఆర్వో విశ్వేశ్వర నాయుడు




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శ కంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారు లతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.. లింగాల మండలం బోనాల గ్రామానికి చెందిన మస్తాన్ అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవ నం సాగిస్తున్నానని మాకు ఊర్లో భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి మా భూమిలో నాకు భాగం ఇప్పించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. మైదుకూరు మండలానికి చెందిన షేక్ హుస్సేన్ బి అనే మహిళ భర్తను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నానని నాకు ప్రభుత్వం మంజూరు చేసే వితంతు పింఛను మంజూరు చేయించాలని అర్జీని సమర్పించారు. సిద్ధవటం మండలం మాసుపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి అని రైతు ఆధార్ కార్డు నందు వయస్సు తప్పుగా దొర్లిందని నాకు పెన్షన్ అందడం లేదని నా వయస్సును నిర్ధారించి నాకు వృద్యాప పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దాం

## డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దాం అని నగరిగుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాలల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత క్షయ వ్యాధి నివారణ విభాగం ఆధ్వర్యంలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తల చే పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించి పుర వీధుల గుండా మహాత్మా గాంధీ కూడలి వరకు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేసి క్షయ లేని సమాజం నిర్మిద్దాం, టీబీ నివారణ మనందరి బాధ్యత, టీబీ అంతం మనందరి పంతం అనే నినాదాలు పలికారు. ఈ కార్యక్రమం లో టీబీ ఎంపీహెస్ నాగుల నాయక్, భాగ్యలక్ష్మి, నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ లు సతీష్, కృష్ణవేణి, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సుమలత,సుబ్బారెడ్డి, బాదల్ వలి,ల్యాబ్ టెక్నీషియన్ రాధా రాణి,నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రొద్దుటూరు (మేజర్ న్యూస్): నియోజకవర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన రూ.82. 04,279ల చెక్కులను ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి స్థానిక నెహ్రూరోడ్డులోని ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూట మి ప్రభుత్వం పేదవారి ఆరోగ్య ఆసరాగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రయోజనకరమన్నారు. ఆరోగ్య శ్రీ వర్తించని జబ్బులకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వరం లాంటివన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అసం రఘురామి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు యర్రన్న, ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా నిత్యావసర సరుకులు పంపిణీ

## రంజాన్ తోఫా అందించిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్






పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధి లోని జెండా మానమాన్ వీధిలో సుమారు 70 పేద కుటుంబాలకు రంజాన్ తోఫా వారి చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ వం ప్రసాద్ పేద ముస్లిం కుటుంబాలు పండుగ సంతోషంగా జరుపుకోవాలని తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి రూపాయల నిత్యవసరాల కిట్టు అందిస్తున్నారని, పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు పంచే కార్యక్రమానికి వచ్చిన వరప్రసాద్‌కి దుశ్శాలువతో సత్కరించి ఉప పండితులు మౌలానా అబ్దుల్ రెహమాన్‌తో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులు అందుకున్న పేద ప్రజలు సంతో షంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌ని దేవుడు చల్లగా చూడాలని దీవెనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు వర ప్రసాద్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ ,కౌన్సిలర్ ఖాదర్, మసీదు ,ముత్తవలీలు షబ్బీర్, ఖాదర్బాషా, ముస్లిం సోదరులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# తులసి రెడ్డిని కలిసిన సింగం

వేంపల్లె, మేజర్ న్యూస్: మదన పల్లి,పుంగనూరు నియోజక వర్గాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి మర్యాద పూర్వకంగా సోమవారం వేంపల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా , టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే అని, రెండూ ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయని ,ప్రజలు మళ్ళీ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. మొక్కవోని ధైర్యంతో, పార్టీ క్రమశిక్షణతో ముందుకు సాగాలని రామకృష్ణా రెడ్డికి ఉద్బోధించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, రమణ, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.





## క్లాప్ డ్రైవర్స్‌కుజీతాలు పెంచాలని ఆదేశాలు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ గతంలో పొద్దుటూరులోను ,ప్రస్తుతం పావని ఏజెన్సీ ద్వారా క్లాప్ బండ్లు నడుస్తున్నాయని వారికి జీవో నెంబర్ 7 ప్రకారం 18,500 ఇవ్వాలని, కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి ఎస్ గోపీ , ఉదయ్ వినతిపత్రం అందజేశారు. స్పందించిన కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి పావని ఏజెన్సీ వారికి వెంటనే రేపు నెల నుంచి జీతాలు పెంచి ఇవ్వాలని తెలిపారన్నారు. కమిషనర్‌కి సీఐటీయు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పీఎఫ్, అప్డేట్ కట్టే విధంగా చూడాలని కోరారు.

## రిచ్ కిడ్ సినిమా సూపర్ హిట్ సాధిస్తుంది

### మంజునాథ రెడ్డికి అభినందనలు తెలిపిన ధ్రువకుమార్ రెడ్డి



లింగాల మేజర్ న్యూస్ లింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో మంజునాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి, డైరెక్టర్ షఫీ,అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిచ్ కిడ్ తెలుగు కామెడీ సినిమా సూపర్ హిట్ సాధిస్తుందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా మిత్రుడు మా శ్రేయోభిలాషి అయిన ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి గతంలో మా ఊరు సినిమా తీయడం జరిగిందన్నారు. మంజునాథ ప్రొడక్షన్స్ టు ఆధ్వర్యంలో రిచ్ కిడ్ చిత్రాన్ని నిర్మించడం జరుగుతున్న నేపథ్యంలో వారితో కలిసి పలు విషయాలను మాట్లాడుతూ వారిని అభినందిస్తూ రానున్న రోజులలో మరిన్ని కామెడీ మంచి చిత్రాలు తీసి ప్రజల ఆదర అభిమానాలు సంపాదించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ అభినందనలు తెతెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డి, సుమన్‌శెట్టి రైతు బిడ్డహరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, పఠాన్, మురళి, చిక్కని హరికుమార్, భాష పాల్గొన్నారు.

## సంక్షోభంలో ఉన్న క్యూబా దేశానికి ఆర్థిక విరాళాలు సేకరణ : సిఐటియు

జమ్మలమడుగు మేజర్ న్యూస్:అమెరికా ఖండంలోనే ఏకైక సోషలిస్టు దేశం క్యూబా దేశం ఆ దేశ జనాభా 1.2 కోట్ల మంది మాత్రమే. ప్రపంచ 'పంచదార గిన్నె' అనే ' "నానుడు"ఉంది. పంచ దార లో అగ్రస్థానంలో ఉన్న ఇతర పంటలు ఏవి ఆ దేశంలో పండవు. క్యూబా ప్రఖ్యాత టూరిస్ట్ దేశం అని జమ్మలమడుగు సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు విరాళాలు సేకరించి అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు క్యూబా దేశం మోడల్ చెప్పుకోవడం జరుగుతుంది. అక్కడ ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలలు లేని దేశంగా 6నుండి 15 సంవత్సరముల వరకు నిర్బంధ ఉచిత విద్యను అందిస్తున్న దేశంగా క్యూబా దేశం ఉందన్నారు. దేశవ్యాప్తం గా విద్యార్థులకు ఒకే యూనిఫారాలు ఉన్న ఏకైక దేశం క్యూబా అని 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు దేశం క్యూబా అని తెలిపారు.1958లో ఫెడరల్ ,క్యాస్ట్రో, చేగువేరాల , నాయకత్వంలో సోషలిజం సాధించుకున్నారు. ప్రభావంతో వెనిజులా, బ్రెజిల్ ,చిలి , ఎన్ సాల్వాడార్, అర్జెంటీ నాతో సహా వినాయక దేశాలు అమెరికా ఖండంలోనే అమెరికా సామ్రాజవాదాన్ని సవాల్ చేస్తున్నాయి. అమెరికా ఖండంలో ఉన్న అమెరికా గన్ కల్చర్ క్యూబాలో దరిదాపుల్లో లేదు. అక్కడి ప్రజలు ఉన్నత విలువలతో అత్యంత మర్యాదపూర్వకంగా జీవిస్తున్నారు.అందుకే అమెరికాకు క్యూబా పై ఈర్ష. అందుకే ప్రపం చం లో ఏ దేశంలో నుంచి సరుకులు వెళ్లకుండా క్యూబాను ఉగ్రవా దం దేశంగా ముద్ర వేసి పూర్తిగా ఆంక్షలు వేయిస్తున్నది. అక్కడ




విద్యుత్ జనరేటర్లు కూడా లేకపోవడంతో అనేక ప్రాంతాలు అంధ కారమయ్యాయి. పరిశ్రమలు నడవలేదని తెలిపారు. క్యూబా ప్రజలు పస్తులు ఉంటున్న "మా ప్రాణాలైనా ఇస్తాం సోషలిజం ని వదలం" అనే నినాదం క్యూబా ప్రజలు అమెరికన్ సామ్రాజవాదంపై పోరాడు తున్నా రు. సామ్రాజ వాదం ఎంత క్రూరంగా ఉంటుందో క్యూబాయే ఉదాహ రణ. దీనికి పూర్తి భిన్నంగా మానవత్వం అంటే ఏమిటో ప్రపంచమం తా అన్ని ఆపదలోనూ ముఖ్యంగా కోవిడ్ కాలంలో చాటిన దేశం క్యూబా.52 దేశాలకు కోవిడ్ కాలంలో ప్రత్యక్షంగా మందులు వైద్యం గా క్యూబా సహాయ పడిందన్నారు. వైద్యులు వైద్య సేవకులు ఈ విరాళాలు సేకరించి క్యూబా దేశాన్ని విరాళం సేకరించి మానవత్వం చాటుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు పట్టణంలోని హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబజార్‌ను తెరిపించండి

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్: ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను తెరిపించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులకు కాకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 1. 20 కోట్ల రూపాయలతో రైతుబజార్ నిర్మిస్తే అధికారుల నిర్లక్షం కారణంగా ప్రారంభానికి నోచుకోకపోవడంతో గత ఏడాది ఆగస్టు 18 న రైతులతో కలసి ధర్నా నిర్వహించడం జరిగిం దని చెప్పారు. అందుకు స్పందించిన జిల్లా సంయుక్త అధికారి అదితి సింగ్ వెంటనే ప్రైవేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్ తీసివేసి రైతుబజార్‌ను ప్రారంభించండి అంటూ ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఐతే పంచాయతీ గేటు కాలం ఈ నెల ఆఖరున పూర్తవుతుంది కాబట్టి రైతు బజార్ ను తెరిపించాలని డిఆర్ఓ ను కోరగా ఆయన వెంటనే స్పందించి అక్కడే ఉన్న జిల్లా మార్కెటింగ్ అధికారి ఆజాద్ ను పిలిపించి సమస్యను పరిష్కరించాలని చెప్పగా త్వరలోనే రైతు బజార్ ను ప్రారంభించే లా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు అయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ కుమార్, బిజెపి కార్యాలయ కార్యదర్శి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ కూమర్ రెడ్డి మీద ఆరోపణలు చేసే అర్హత నీకు లేదు

### వైకాపా నాయకుడు నంద్యాల హేమాద్రి రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ సతీష్ రెడ్డిని విమర్శిం చే నైతిక విలువలు రాంగోపాల్ రెడ్డి నీకు లేవని, సతీష్ కూమర్ రెడ్డి మీద లేనిపోని ఆరోపణలు చేసే అర్హత నికు లేదు అని వైకాపా నాయ కుడు నంద్యాల హేమాద్రి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ సతీష్ రెడ్డి నీలాగా అదికారులను బ్లాక్ మైల్ చేస్తూ పులివెందుల పట్టణములో నీవు చేసిన భూ కబ్జాలు ఎన్నో వున్నయి అని, సతీష్ రెడ్డి 1999 నుంచి 2019 వరకు ఏ రోజు కూడా తెలుగు దేశం టికెట్ కావాలని కోరలేదు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టనము గుర్తించి ఇవ్వడం జరిగింది అన్నారు. ని లాగా 2016 చంద్రబాబు ముఖ్యమంత్రి గా వున్నపుడు ముఖ్యమంత్రి ఫోటో వారి కుమరుడు లోకేశ్ ఫోటో నిలెటర్ హెడ్ పై పెట్టి అప్పటి ఇర్రీగె శాన్ ఈ ఈ నిబ్లాక్ మైల్ చేసినది వాస్తవము కదా అన్నారు.ని లాగా 2002 నుండి2003 సంవత్సరములో దొంగ ఆర్వో పుట్టించి నీవు దొంగ బియ్యం ఎత్తింది వాస్తవము కదా అని ప్రశ్నించారు. 2004 వ సంవ త్సరములో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయిన తర్వాత పులివెం దులకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు.వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన మహనీయుడు అన్నారు.దాని వల్ల తెలుగు దేశం పార్టీ అభ్యర్థికి ఓటు బ్యాంక్ తగ్గినయి అన్నారు. తర్వాత సతీష్ రెడ్డి కుటుంబచరిత్ర తెలుసు కొని మాట్లాడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల మెడి కల్ కళాశాలను అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంబిస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశా లను రద్దు చెయ్యడము జరిగింధి అన్నారు. నీకు సిగ్గు లేక మెడికల్ కళాశాల బస్ శల్టర్ ప్రగణం అని ప్రారంబిం చటము నీకు సిగ్గుగా లేదా అన్నారు. నిన్ను ఎమ్మెల్సీ అని పలకాలన్న సిగ్గుగా వుంది అన్నారు. సతీష్ రెడ్డి గురించి విమర్శలు చేసేముందు ని బ్రతు కు తెలుసుకొని మాట్లాడుతే బాగుటుంధి అని ధ్వజమెత్తారు. నిన్నటి ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి మెజారిటీ తగ్గింది అని నీవు మాట్లాడవు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఏ విదంగా జరిగింది అందరికి తెల్సిందే అన్నారు. అందులో బాగంగా జగన్మోహన్ రెడ్డికి మెజారిటీ తగ్గింది అన్నారు. నీవు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.

## బాల బాలికల విద్యా, ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి : సిడిపిఓ



ముద్దనూరు మేజర్ న్యూస్: అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న బాల బాలికల విద్య ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలని ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సిడిపిఓ ముంతాజ్ బేగం తెలిపారు. ముద్దనూరు మండలంలోని యామవరం ఉన్నత పాఠశాలలో ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో సోమవారం పోషణ్‌బి పడాయి బి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. ముంతాజ్ బేగం మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, పిల్లలకు ఆరేళ్ల వయసులోనే 85శాతం మెదడు అభివృద్ధి సాధి స్తుందని ఆ సమయంలోనే సరైన పోషణ, విద్యను అందించడం ఎంత అవసరం అని తెలియ జేసినట్లు సిడిపిఓ వివరించారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషన్‌బి పడాయి బి కార్య క్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న బాల బాలికల విద్య, ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహనను కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో భారతదేశంలో క్షయ వ్యాధి నిర్మూలిద్దాం

## మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్ ఆఫీసర్




బద్వేల్ మేజర్ న్యూస్.. సమిష్టి కృషితో భారతదేశంలో క్షయ వ్యాధి నిర్మూలిద్దాంఅని తోట్టి గారి పల్లెమెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎన్జీ హెూమ్ కార్యాలయం నందు క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సమావేశం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో క్షయ వ్యాధి నిర్మూలన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధిని నిర్మూలించేందుకు మెరుగైన మందులను సరఫరా చేస్తున్నారు అని క్షయ వ్యాధి వచ్చిన వారు ఎలాంటి సందేహ%శీ%లేకుండా మనోవేదనకు గురికాకుండా ఆసుపత్రి నందు పరీక్షలు నిర్వహించబడును వ్యాధినిర్మాలను ఉచితం గా మందులు పంపిణీ అనంతరం నాలుగు ప్రధాన రహదారు ల గుండర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జె. వినయ్ కుమార్ సీనియర్ టిబెర్కోసిస్ మెడికల్ ఆఫీసర్ బద్వేల్ మరియు డాక్టర్ సుబ్బారెడ్డి డిప్యూటీ సివిల్ సర్జన్ బద్వేల్ వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి కమ్యూనిటీలో ప్రజలకు క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించి మూడు వారాలకు మించి జ్వరం రావడం, గళ్ళలో రక్తచారలు పడడం మొదలగు అనుమానిత కేసులను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పంపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది, ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి,సురేంద్ర నగర్, గాంధీనగర్ మరియు గ్రామీణ ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు పాల్గొని క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించడమైనది, తదానంతం బద్వేల్ మున్సిపాలిటీ పురవీధుల నందు క్షయ వ్యాధిపై ర్యాలీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జె వినయ్ కుమార్ డాక్టర్ సుబ్బారెడ్డి డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ సౌమ్య సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మరియు హెల్త్ సూపర్వైజర్ వి శివరాం రెడ్డి మరియు ఎస్ టి ఎల్ ఎస్ బ్రహ్మానంద రెడ్డి టీబి సిబ్బంది ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంస్ పాల్గొనడం అయినది.

# నూతన వధూవరులు ఆశీర్వదించిన మాజీ సిఎం జగన్



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లె జడ్పిటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీర్వదించారు. ఇటీవల శ్రీలంకలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కుమారుడైన సాయి భైరవ ప్రీతం కుమార్ రెడ్డి, వైష్ణవిల వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా పర్యటనలో పులివెందులకు విచ్చేసిన మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి లింగాల మండలంలో పర్యటించి అక్కడి అరటి రైతులను పరామర్శించిన అనంతరం రోడ్డు మార్గంపై పులివెందుల నుండి వేంపల్లెకు విచ్చేయడం జరిగింది. అనంతరం జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి నూతన వధూవరులైన సాయి భైరవ ప్రీతం కుమార్ రెడ్డి, వైష్ణవిలను పలకరించి ఆశీర్వదించారు. రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గంనా ఇడు పులపాయకు వెళ్లి అక్కడ నుండి హెలికాప్టర్ లో తాడేపల్లికు మాజీ సిఎం జగన్ రెడ్డి వెళ్లారు. వేంపల్లెకు మాజీ సిఎం జగన్ రెడ్డి రావడంతో ఆయనను కలవడానికి జనాలు భారీగా జడ్పీటీసీ ఇంటి వద్దకు చేరుకున్నారు. మాజీ సిఎం జగన్ రెడ్డి వెంట ఎంపి అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మాతా గోవింద మాంబ ఆరాధన గురు పూజ మహెూత్సవం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధర్మపత్ని మాత గోవింద మాంబ ఆరాధన గురు పూజ మహెూత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యచారి తెలిపారు. పూర్వ మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంభట్లయ్య, గోవిందస్వామి సమక్షం లో ఘనంగా నిర్వహించారు. మాత గోవింద మాంబకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు రామస్వామి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు చీరా సారే పసుపు కుంకుమ గాజులు పూర్వపు మఠాధిపతి కుమారులకు, మఠం అర్చకులు ఇడమకంటి జనార్ధన శివాచార్యనకు అందజేశారు. గోవిందమాంబ ఆరాధన మహెూత్సవాన్ని పూర్వపు మఠాధిపతి శ్రీనివాస స్వామి తృతీయ కుమారుడు వీరభద్ర స్వామి వారు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం జరిగినది. ఈ ప్రచారానికి స్పందనగా రాష్ట్రంలోని మరియు రాష్ట్రేతర పలు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాలలో మాతా గోవింద మాంబ ఆరాధన మహెూత్సవం ఘనంగా నిర్వ హించడం జరిగినది. వచ్చిన భక్తులకు గురించి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో అన్నదానం ప్రత్యేక పూజలు పలు సాంస్కృతి కార్యక్రమాలు కోలాటం నిర్వహించారు. మహిళలు శ్రీ గోవిందమాంబ 32 రోజులు మాలాధారులతో పూర్తి చేసుకుని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో ఇరుముడి అప్పుజెప్పారు.

# ఆర్కే వ్యాలీ క్రికెట్ పోటీలలో టెక్నికల్ టైగర్స్ జట్టు విజయం



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆర్కే వ్యాలీ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలలో టెక్నికల్ టైగర్స్ జట్టు విజయం సాధించింది. మొదట టాస్ గెలిచిన ఆర్కెవి రైడర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. వీరు పది ఓవర్లలో 78 పరుగులు సాధించారు. తర్వాత బ్యాటింగ్ కు దిగిన టెక్నికల్ టైగర్స్ జట్టు చివరి ఓవర్ మిగిలి ఉండగానే విజయం సాధించింది. జట్టు విజయం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ అభినందనలు తెలిపారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు.

# బద్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా లాయర్ కృష్ణ ఎన్నిక

**బద్వేలుటౌన్, మేజర్న్యూస్:** బద్వేల్ బార్ అసోసి యేషన్లో సోమవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ అధ్యక్షులుగా డివి.ఎస్.ఆర్.కృష్ణను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బార్ అసోసియేషన్ సభ్యులకు కృత జ్ఞతలు తెలిపారు.. అడ్వకేట్ల సమస్యలపై నిరంతరం శ్రమి స్తానని ఆయన పేర్కొన్నారు.. ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరి ష్కారం అయ్యేంతవరకు పోరా టం చేస్తానన్నారు.. అడ్వకేట్ల అభివృద్ధి దిశగా తమ వంతు కృషి చేస్తానన్నారు..



# ఎస్సారైటీలో డిప్లొమా విద్యార్థులకు ఫేరెవెల్ డే

ప్రొద్దుటూరు, (మేజర్ న్యూస్): స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమ వారం డిప్లొమా జూనియర్ విద్యార్థులు సిని యర్స్కు ఘనంగా విడుకోలు పలుకుతూ ఫెరె వెల్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ పాండు రంగన్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిప్లొ మా కోర్స్ పూర్తి చేసుకోవడం, క్రమశిక్షణతో పటు చాల నాలెడ్జిని సంపాదించుకొని, మొదటి సంవత్సరం జాయిన్ అయ్యినప్పటి నుండి ఈ మూడు సంవత్సరములలో కళాశాల నందు నిర్వహించిన అనేక కార్యకరముల ద్వారా మీరు గడిపిన రోజులు మరువలేనివి అని త్వరలో జరగబోయే ఈసెట్ పరీక్షలకు సంసిద్ధమై బి.టెక్ ఇంజనీరింగ్ కోర్సులలో చేరి తద్వారా మంచి ఉద్యోగాలను పొంది మీ భవిష్యత్తుని ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్లకు వీడుకోలు సమావేశము నిర్వహించడము అభినందనీయము అని అన్నారు. కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ మీరందరు డిప్లొమా కోర్స్ పూర్తి చేసుకోవడానికి కారకులైన అధ్యాపకులకు అలాగే మీ స్నేహితు లను ఎన్నడూ మరువకుండా ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకు కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, సాయి రాజేశ్వరి నర్సింగ్ ప్రిన్సిపాల్ డా.రామానుజమ్మ, సాయి రాజేశ్వరి బి.ఎడ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. బాలిరెడ్డి, హెచ్.ఓ.డి లు మాట్లాడుతూ మిలో ప్రతి ఒక్కరు ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. అనంతరము జూని యర్లు సీనియర్లుతో కలిసి పాటలు నృత్యాలతో వీడుకోలు పలికారు.



## ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్షయ వ్యాధి గురించి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో అర్బన్ వైద్యులు శ్రీనాథ్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు క్షయ వ్యాధి దేని వల్ల వస్తుంది ఎలా వస్తుంది దాని నిర్మూలన ఎలా చేయాలి అనే దాని గురించి వివరించారు, అనంతరం టిబి సూపర్వైజర్ సునీల్ మాట్లాడుతూ టీబి లక్షణాలు ఎలా ఉంటాయి ఎలా నిర్ధారించుకోవాలి అనే దాని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ ఓబులేసు మాట్లాడుతూ టీబి గురించి అందరూ శ్రద్ధగా విన్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ కొన్ని ప్రశ్నలు విద్యార్థులకు సంధించారు సరిగ్గా సమాధానం చెప్పిన విద్యార్థినీ విద్యార్థులకు చిన్న బహుమతి అందజేశారు ,ఇలా మీరు చదువుకున్నటువంటి తరగతి బోధనలతోపాటు మన ఆరోగ్య సమస్యల గురించి ఏ వ్యాధి ఎలా వస్తుంది ఎలా నిర్మూలించాలి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనే దాని గురించి సంక్షిప్తంగా విద్యార్థిని విద్యార్థులకు బోధించారు, ఈ సమావేశంలో వైద్యులు మరియు ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయరెడ్డి, సూపర్వైజర్లు ఓబులేసు, సునీల్, ఏఎన్ఎం సావిత్రి, ఆశ కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిపిపి బూడిద రవాణా వాహన యజమానులు, డ్రైవర్లతో ఎస్.ఐ. సమావేశం



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని డాక్టర్ ఎన్వీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు విద్యుత్ కేంద్రం బూడిద రవాణా వాహ నముల యజమానులు మరియు డ్రైవర్లు ను కలమల్ల వాసుల సమక్షంలో కలమల ఎస్ఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ థర్మల్ విద్యుత్ కేంద్రం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ బూడిద వాహనముల వల్ల ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు తగు జాగ్ర త్తలు పాటించాలని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని, మరియు మోటార్ వాహన చట్ట నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించడమైనది.


## నేలకు ఒరిగిన అరటి పంటను పరిశీలించిన మంత్రి సబితమ్మ



**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె, రామాట్లాపల్లె, కొమ్మనుతల ఎగువపల్లి,తదితర గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన ఆకాల వడగాలుల వర్షానికి దెబ్బ తిన్న అరటి తోటలను పరిశీలించిన కడప జిల్లా టిడిపి ఇన్చార్జి మంత్రి ఎస్. సబితమ్మ పర్యటించారు. మంత్రి సబితమ్మ మాట్లాడుతూ అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తంమని హామీ ఇచ్చిన ఎస్ సవితమ్మ, ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు స్పష్టంగా వివరించారు. అరటి పంట సంవత్సరకాలం పంట ఈ పంటకు లక్షలలో పెట్టుబడులు అవుతాయని చేతికి వచ్చే దశలో నేలకొరిగి కింద పడడం చాలా బాధాకరమని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో చర్చించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలలో హార్టికల్చర్ ఆఫీసర్ రాఘవేంద్ర రెడ్డి, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ టీడీపీ సీనియర్ నేత దేవిరెడ్డి సంజీవ రెడ్డి, టీడీపి కూటమి,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దశమ వార్షికోత్సవ కుంబాభిషేకం..!

**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసి ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దశమ వార్షికోత్సవ కుంబాభిషేకం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వీరభద్ర దేవస్థానం వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరభద్ర స్వామి దేవస్థానం 600 సంవత్సరాల క్రితంనాటి చాలా పురాతనమైన దేవస్థానం అని పూర్వము బద్వేల్ పట్టణానికి వీరభద్ర స్వామి దేవస్థానం వరకే పొలిమేరగా భావించి పెద్దలునియమ నిబంధనలు పాటించేవారున్నారు. గతంలో దేవాలయం మరమ్మత్తులకు నోచుకోవడంతో ప్రస్తుతం దేవస్థానాన్ని అదే స్థానంలోనూతన దేవస్థానాన్ని నిర్మాణం చేపట్టాలని అని అప్పటి వీరభద్ర దేవస్థానం అధ్యక్షుడు పొద్దుటూరు శ్రీనివాసులు నిర్మాణాన్ని మొదలు పెట్టినప్పటికీ కొన్ని అనివార్య కారణాల స్వామివారి నిర్మాణం ముందుకు సాగగా ఆలస్యం అవుతూ వచ్చింది నూతన ఆలయ నిర్మాణంచేపట్టేందుకు ఎంత ప్రయత్నించినా స్వామి వారి అనుగ్రహం లేక పోవడం సంవత్సరాల తరబడి ఆలయ పునర్జీవన కోలుకోలేదన్నారు. గతంలో వీరభద్ర స్వామి దేవస్థానం అధ్యక్షులుగా ప్రొద్దుటూరు శ్రీనివాసులు కొనసాగే వారు అని ఆయన అకాల మరణం చెందిన తర్వాత దేవస్థానం పునర్ వైభవానికి తీసుకొచ్చేందుకు ఆయన కుమారుడు ప్రొద్దుటూరు కిషోర్ ఎన్నో వ్యయ ప్రయాసలకు కూడి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థా నం అత్యంత వైభవంగా గుడి నిర్మాణాన్ని చేపట్టి బద్వేల్ పట్టణానికి తలమానికంగా నిర్మించారు. నిర్మాణం చేపట్టి నుంచి స్వామివారికి అత్యంత వైభవముగా పూజాది కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించుచున్నారు. నేటికీ ఆలయ నిర్మాణం చేపట్టి పదివ వసంతం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా అత్యంత వైభవంగా కనుల పండుగగా కుంభాభిషేకం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు సూర్యోదయపురం నుంచి స్వామివారికి ప్రత్యేకంగ అభిషేకాలు పూజాది కార్యక్రమాలు పట్టణంలోని భక్తులు నేటి కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాల్గొని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగిస్తామన్నారు. కుంభాభిషేక మహొూత్సవ కార్యక్రమం బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కుంభాభిషేకం అనంతరం పూజారి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్నికమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని సంఘం కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## మంగళ, బుధ వారంపొలం పిలుస్తోంది కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోండి: వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ గోపవరం సిద్ధవటం మరియు అట్లూరు మండలాలలో కింద కనబరిచిన గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ తెలిపారు. మంగళ వారం బద్వేల్ మండలము ఉదయం వణంపుల మధ్యాహ్నం, గోపాలపురం గోపవరం మండలము :ఉదయం,బేతయపల్లి మధ్యాహ్నం పెద్ద పోలుపల్లి అట్లూరు మండలం ఉదయం కుంభగిరి ఓ సి కాలనీ, మధ్యాహ్నం కుంభగిరి సిద్ధవటం మండలం:ఉదయం నెకనపురం, మధ్యాహ్నం బొగ్గి డి వారి పల్లి గ్రామాలలో మండలానికి రోజుకు రెండు గ్రామాల చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే బుధ వారంబద్వేల్ మండలం ఉదయం గూడెం మధ్యాహ్నం, అగ్రహారం గోపవరం మండలం ఉదయం రాచయ పేట,మధ్యాహ్నం బెడుసుపల్లి అట్లూరు మండలం ఉదయం మాడ పూరు మధ్యాహ్నం కొనరాజుపల్లి సిద్ధవటం మండలం ఉదయం శివునిపల్లి మధ్యాహ్నం పేరయ్య గారి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. కావున రైతు సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి. క్షేత్ర సందర్శన తోపాటు గ్రామ సభలు నిర్వహించి రైతుల సందేహాలు నివృత్తి చేస్తారు, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న కార్య క్రమాలు, ప్రకృతి వ్యవసాయ విధానాలు, వినూ త్న పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు, రైతు మిత్ర గ్రూపులు ,మహిళా సమాఖ్య రైతులు పాల్గొంటారు అని ఆయన తెలిపారు.



## ప్రగతే లక్ష్యంగా మండలిలో రామచంద్రా రెడ్డి గళం

**గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరితగతిన చేపట్టండి – ఒంటిమిట్ట ను టూరిజం కేంద్రంగా చేయండి**
**కడప బుగ్గ వంక రోడ్డును పూర్తి చేయండి –పలు అంశాలపై సమాధానాలు చెప్పిన మంత్రులు.**

**కడప – మేజర్ న్యూస్ :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి జిల్లా ప్రగతి, సమస్యల పరిష్కారము, ఉద్యోగ వర్గాలకు సంభంధించిన పెండింగ్ అంశాలపై శాసనమండలిలో గళమెత్తారు. సమస్యల పరిష్కారం కోసం ఆయన మండలి వేదికగా పలు ప్రశ్నలు అందించారు. రామచంద్రా రెడ్డి అడిగిన పలు ప్రశ్నలకు మంత్రులు స్పందిస్తూ సానుకూల సమాధానం ఇచ్చారు. కడప –రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రి ప్రారంభించినప్పటికీ ఇంతవరకు కూడా కొన్ని ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతులు లేని కారణంగా పనులు ప్రారంభించలేదని, వెంటనే పనులు ప్రారంభించే విధంగా చూసి రోడ్డును త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. ఇందుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తప్పనిసరిగా త్వరలో పనులు ప్రారంభిస్తామని సమాధానం ఇచ్చారు. అలాగే కడప నగరంలోని సిపి బ్రౌన్ లైబ్రరీ కి సంబంధించి గత ప్రభుత్వంలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.6.8 కోట్లు మంజూరు అయిందని, దానికి సంబంధించిన అధికారులు పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండల దృష్టికి ఇచ్చారు. పనులు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టను టూరిజం కేంద్రంగా మార్చి అక్కడున్న చెరువులో బోట్లను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ప్రభుత్వం తరఫున మంత్రి సమాధానం ఇస్తూ ఒంటిమిట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామని తెలిపారు .కడప నగరానికి సంబంధించి బుగ్గ వంక గోడ వెంబడి 8 కిలోమీటర్లు రోడ్డు వేయవలసి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మూడు కిలోమీటర్లు మాత్రమే వేశారని, మిగిలిన ఐదు కిలో మీటర్లు పూర్తి చేయాలని కోరారు. వీటితోపాటు కమలాపురం– కడప మధ్య ఉన్న పాపాఘ్ని నదిపై నిర్మించిన కొత్త వంతెన నిర్మాణం ఇంకా కొంత పెండింగ్ లో ఉందని దీన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోవాలని కోరారు. శాసనమండలిలో పలు అంశాలపై మాట్లాడిన ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను కూ టమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారని 9 నెల లు కాలం గడుస్తున్నప్పటికీ వారికి ఇవ్వాల్సిన బకాయిలు ఇంకా చెల్లించలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం 12వ పిఆర్సి మీద కమిటీని వేసిందని ఆ కమిటీ రద్దయిందని తెలిపారు. వెంటనే కొత్త కమిటీ వేసి 12వ పిఆర్సి ప్రకటించాలని కోరారు. ఉద్యోగులకు, పోలీసులకు ఇవ్వాల్సిన డిఏ ఐఆర్‌లతోపాటు జీపీఎఫ్ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. వీటితోపాటు పలు సామాజిక అంశాలు, జిల్లా ప్రగతి, ప్రైవేటు ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యల పైన ఆయన శాసనమండలిలో గట్టిగా గళం వినిపించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.